www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 జులై 2024
5
చిత్తూరు

విభిన్న ప్రతిభావంతులకు కృత్రిమ అవయవాలు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: విభిన్న ప్రతిభావంతులకు ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చనున్నట్లు శుక్రవారం విభిన్న ప్రతిభావంతులు, హిజ్రా, వయోవృద్ధుల సంక్షేమ శాఖ, చిత్తూరు సహాయ సంచాలకులు శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని విభిన్నప్రతిభావంతులకు ఈనెల 26 తేదీ శుక్రవారం విశాల్ మార్ట్ ప్రక్కన, తపోవనం, చిత్తూరులో కృత్రిమక్యాంప్‌లో కాలు కొలతలు తీసుకొనున్నట్లు పేర్కొన్నారు. 20రోజుల తరువాత రూ.51వేలు విలువ గల ఆధునిక వెయిట్ లెస్ కృత్రిమ కాలు ఉచితంగా అమర్చబడును. కావలసిన వారు ఈపుల 18వ తేదీ లోపల నూతన కలెక్టరేట్ భవన సముదాయం, అంబేద్కర్ భవనం, రెడ్డిగుంట, చిత్తూరులో సంప్రదించాలని కోరారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డు, సదరం మెడికల్ సర్టిఫికెట్, వికలత్వం కనిపించే విధంగా రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తీసుకురావాలని ఇతర వివరాల కోసం ఆర్.రాజశేఖర్ నాయుడు-9440357522, సోహెల్ అబ్బాస్-6281486722 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

హాస్టల్ భవనాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయండి: కలెక్టర్

బిసి హాస్టల్ స్థితిగతులను తెలుసుకుంటున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుడిపల్లి: కుప్పం నియోజకవర్గంలో వెనుకబడిన తరగతులు, ఎస్‌సి సంక్షేమ హాస్టళ్లకు సంబంధించి నూతన భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుప్పం పట్టణంలోని పాతపేటలో ఉన్న బీసీ, ఎస్సీ సంక్షేమ హాస్టల్స్‌ను కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే హాస్టల్ పరిసర ప్రాంతాల్లో దోమల ప్రభావం అధికంగా ఉన్న నేపథ్యంలో విద్యార్థులకు ఇబ్బంది లేకుండా కిటికీలకు మెస్సును ఏర్పాటు చేయాలని ఆదేశించారు. హాస్టల్‌లో చదువుకుంటున్న విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న హాస్టల్ భవనాలు శిథిల దశకు చేరడంతో నూతన భవనాల నిర్మాణానికి దాదాపు 200మంది విద్యార్థులు హాస్టల్‌లో ఉండే విధంగా భవనాల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగేశ్వర రావు, నాయకులు మునిరత్నం, డాక్టర్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం

- కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు
- జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్.ప్రభాకర్

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా జులై 6వ తేదీన పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా కుక్కలకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు వేయనున్నామని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ ఎమ్.ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతీయ పశు వైద్యశాలల్లో, చిత్తూరులోని వెటర్నరీ పోలిక్లినిక్ వద్ద ఉచితంగా టీకాలు వేయడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. ఇందుకోసం జిల్లా వ్యాప్తంగా 18,570వేల యాంటీ రేబీస్ టీకాలు సిద్ధం చేశామని స్పష్టం చేశారు. మరిన్ని వివరాలకు టోల్ ఫ్రీ నెంబర్ 1962ను లేదా దగ్గర్లోని పశువైద్యశాలలో, సమీప రైతు సేవా కేంద్రంలో సంప్రదించాలని పశువుల పెంపకం దారులకు, రైతులకు, ప్రజలకు, పశు వైద్యులకు సూచించారు.

పోలీస్ మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

ఆర్థిక సాయం అందిస్తున్న ఆడిషనల్ ఎస్పీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: విజయపురం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ 2022 జనవరి 15వ తేది అనారోగ్యంతో మరణించిన కానిస్టేబుల్ సుబ్రహ్మణ్యం, సతీమని అమ్ములుకు పోలీస్ కార్పస్ ఫండ్ నుంచి రూ.లక్ష చెక్కును ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఆరిఫుల్లా, జూనియర్ అసిస్టెంట్ పార్థ సారథి అందజేశారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మృతుని కుటుంబానికి భరోసా ఇస్తూ పోలీస్ డిపార్టుమెంటు తరపున వారి కుటుంబానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు.

నాణ్యత పాటించని బేకరీలపై చర్యలు తీసుకోవాలి

- రెగ్యులర్‌గా తనిఖీలు చేపట్టాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగరం రోజు రోజుకి బేకరీలు సంఖ్య పెరిగిపోతున్నదని అయితే వారు తయారు చేస్తున్న కేకులు స్వీట్స్ ఇతర తినబండారాలు నాణ్యత లేకుండా తయారు చేయడం వంటివి జరుగుతున్నాయని, దీంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన మాట్లాడుతూ వీటిపై వెంటనే చర్యలు తీసుకుని తనిఖీలు రెగ్యులర్గా నిర్వహించాలన్నారు. రామ్‌నగర్ కాలనీ మెయిన్ రోడ్డులో నిర్వహిస్తున్న శ్రీ బెంగళూరు బేకరీ అండ్ స్వీట్స్ షాపులో పాచిపోయిన, నాణ్యతలేని తినుబండారాలు, పాచిపోయిన వెజిటబుల్ పఫ్ విక్రయించారని, దాన్ని తిన్న తన కుమారుడు మూడు సార్లు వాంతులు చేసుకున్నారని జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు రాంనగర్ కాలనీకే చెందిన బాలసుబ్రమణ్యం ఫిర్యాదు చేసే వరకు ఫుడ్ ఇన్స్పెక్టర్లు కనిపించకపోవడం దారుణం అన్నారు. ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిరుమల బేకరీ అండ్ స్వీట్స్ దుకాణంలో ఆకస్మికంగా తనిఖీలు చేపట్టిన జిల్లా ఫుడ్ ఇన్స్పెక్టర్ అయ్యన్ నాగేంద్ర తనిఖీల్లో తినుబండారాలన్నీ నాసిరకంగా ఉండడం, బేకరీ లోపల భారీ సంఖ్యలో ఈగలు మోత మోయిస్తుండడంతో దుకాణం నిర్వాహకులపై మండిపడడం, దాదాపు మూడు సంవత్సరాలుగా లైసెన్స్ లేకుండా దుకాణం నిర్వహిస్తుండడం, నాణ్యతలేని, పాచిపోయిన తినుబండారాల విక్రయాల విషయంగా నోటీసులు జారీ చేసిన ఫుడ్ ఇన్స్పెక్టర్ దుకాణం యజమాని నాగభూషణం లేకపోవడంతో నోటీసులను షాపు గోడలకు నోటీసులు అంటించిన అధికారులు అంతటితో వదలకుండా ఇలాంటి షాపులను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇలాంటి ఘటనలు ప్రతి బేకరీలోనూ నిరంతరం జరుగుతున్నాయని తనిఖీలు పర్యవేక్షణ లోపం లేకపోవడంతో పిల్లలు ఎక్కువగా తినే బేకరీ తినుబండారాలు వలన అనారోగ్యానికి గురవుతున్నారు నిరంతరం హోటల్స్ తినుబండారాలు తయారు చేసే వారిపై పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు.

చిత్తూరు అభివృద్ధే ఏకైక లక్ష్యం

- సమన్వయంతో ముందుకు వెళ్తాం
- నగర పాలక కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల
- నగర పాలక ఎక్స్ అఫిషియో సభ్యులుగా చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేల ప్రమాణం

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ప్రజా సమస్యల పరిష్కారం కోసం కలిసి వచ్చే వారందరిని కలుపుకొని, అందరి సహకారంతో చిత్తూరు నగర అభివృద్ధే ఏకైక లక్ష్యంగా ముందుకెళ్తామని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అన్నారు. చిత్తూరు నగరపాలక సంస్థ సాధారణ కౌన్సిల్ సమావేశం శుక్రవారం నగర మేయర్ అముద అధ్యక్షతన జరిగింది. నగరపాలక కౌన్సిల్ ఎక్స్ అఫిషియో సభ్యులుగా ఇటీవల ఎన్నికల్లో చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలుగా విజయం సాధించిన గురజాల జగన్‌మోహన్, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా మేయర్ అముద, కమిషనర్ డాక్టర్ జె.అరుణ, డిప్యూటీ మేయర్లు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు ఎమ్మెల్యేలకు పుష్పగుచ్చాలు అందించి అభినందనలు తెలిపారు.

- ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి..

కౌన్సిల్ సాధారణ సమావేశంలో భాగంగా చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ మాట్లాడుతూ.. నగర పర్యటనలో భాగంగా మార్కెట్‌ను అభివృద్ధి చేయాలని భావించానని.. అందుకే ఎమ్మెల్యే అయిన తర్వాత నగరం నడిబొడ్డున ఉన్న కూరగాయల మార్కెట్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నగరంలోని అనువైన ప్రాంతాల్లోనూ ప్రజల సౌకర్యార్థం మార్కెట్లను, రైతు బజార్లను, మామిడికాయల మండిని అభివృద్ధి చేస్తామన్నారు. నగరంలో ప్రతి ఇంటికి నీటి సరఫరా చేసేందుకు త్వరలోనే చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చే హామీలను అమలుపరిచేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణం చేస్తున్న ఎమ్మెల్యేలు గురజాల జగన్‌మోహన్, కలికిరి మురళిమోహన్

రైతులకు అవకాశం కల్పించాలి..

చిత్తూరులో అభివృద్ధి చేస్తున్న మార్కెట్లో నగరపాలక పరిసరాల్లోని మండలాల రైతులకు తగిన అవకాశం కల్పించాలని పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్ కోరారు. నగర పాలక కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చిత్తూరు నగరంలోని మార్కెట్‌ను ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేయడం అభినందనీయమని, ఇదే సమయంలో పరిసర మండలాల రైతులకు అవకాశం కల్పించాలన్నారు.

- ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్..

చిత్తూరు నగరంలోని చర్చి వీధిలోని పాత కూరగాయలు, చేపల మార్కెట్లను ఆధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌గా అభివృద్ధి చేయడంపై కమిషనర్ డాక్టర్ జె.అరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్‌లో ప్రస్తుతం ఉన్న పరిస్థితులు, స్థలాభావం, పార్కింగ్ కొరత, ట్రాఫిక్, పరిసర ప్రాంతాల ప్రజల ఇబ్బందులను తెలియజేస్తూ.. ఆధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ గా అభివృద్ధి చేయడం ద్వారా అందుబాటులోకి వచ్చే సౌకర్యాలను సచిత్రంగా వివరించారు.

నగరపాలక కౌన్సిల్ సాధారణ సమావేశంలో అజెండా, టేబుల్ అజెండా అంశాలను సభ్యులు చర్చించి ఆమోదించారు. సమావేశంలో మొదటగా చిత్తూరు ఎంపీ దగ్గమళ్ల ప్రసాద్ రావు, చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్, డాక్టర్ కలికిరి మురళీమోహన్‌లు చిత్తూరు నగరపాలక సంస్థకు ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఎంపికకు అనుమతి తెలియజేసినట్లు సభ్యులకు తెలిపారు.

కలెక్టర్ కలిసిన ఎమ్మెల్యే థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం: చిత్తూరు కలెక్టర్ సుమిత్‌కుమార్‌ను శుక్రవారం జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ కలిశారు. ఆర్‌అండ్‌బి గెస్ట్ హౌస్‌లో కలిసి కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం నియోజకవర్గ అభివృద్ధిలో వెనుకబడిందని అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్‌ను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఆయన సానుకూలంగా స్పందించారని మీడియాకు వివరించారు.

'సీఎంసీలో వైద్య సేవలు మెరుగుపరచండి'

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: సీఎంసీ వైద్య సేవలు మరింత మెరుగు పరచాలని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్‌మోహన్ ఆసుపత్రి డైరెక్టర్లకు సూచించారు. శుక్రవారం స్థానిక బీవీ రెడ్డి కాలనీలో ఎమ్మెల్యే నివాసం వద్ద వేలూరు సిఎంసి ఆసుపత్రి డైరెక్టర్లు డాక్టర్ కెన్నీ శ్యామూ, దేవిడ్‌ను ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

తిరుపతి రూరల్‌లో కబ్జాదారుల ఆగడాలు

ప్రజాశక్తి- తిరుపతి టౌన్: వైసీపీ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రజల ఆస్తులు రక్షణ కరువైంది. ఎక్కడ ఖాళీ ప్లాట్లు కనబడితే అక్కడ కబ్జాచేసి అమ్ముకోవడం పరిపాటిగా మారింది. 2019లో వైసీపీ అధికంగా రావడంతో తిరుపతి రూరల్ చుట్టుపక్కల ఉన్న ఖాళీ స్థలాలు, కోర్టులో కేసుల్లో ఉన్న భూములు దర్జాగా కబ్జా చేసి అమ్ముకోవడం జరిగింది. తిరుపతి రూరల్ (మం) వేదాంతపురంలో వైసీపీ నేతలు అవిలాల లోకనాథ్‌రెడ్డి, వాసుదేవ రెడ్డిల ఆగడాలు మితిమీరిపోయాయి. గత రెండేళ్లగా నకిలీ పత్రాలతో బిల్డర్ శ్రీనివాసులను వేదిస్తున్న లోకనాథ్ రెడ్డి, వాసుదేవ రెడ్డిపై ఇటు రెవెన్యూ అధికారులు అటు పోలీసులు కబ్జాదారులకు వత్తాసు పలకడంతో బిల్డర్ శ్రీనివాసులు తాను కొనుగోలు చేసిన ప్లాట్లు వద్ద పనులు చేసుకోలేని పరిస్థితి ఏర్పడింది. అప్పటి చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదు. మంత్రి దృష్టికి తీసుకెళ్లినా కూడా బిల్డర్ శ్రీనివాసులకు న్యాయం జరగడం లేదు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో కబ్జాదారులను భర్తను పట్టాలని బిల్డర్ శ్రీనివా ంసులు వేడుకుంటున్నాడు. ఆయన తెలిపిన వివరాల మేరకు 1997లో కృష్ణమూర్తి మమతా వద్ద 16 ప్లాట్లను బిల్డర్ శ్రీనివాసులు కొనుగోలు చేశారు రిజిస్ట్రేషన్ కూడా చేసి ఇవ్వడం జరిగింది. వేదాంతపురం సర్వే నెం 219/10, 221/1, 221/2లో 54సెంట్లులో బిల్డర్ నిర్మిస్తున్న 16 భవనాలు పనులు చేపడుతుండగా అడ్డుకున్న లోకనాథ్ రెడ్డి, వాసుదేవ రెడ్డి ఇప్పటికే రూ.60 కోట్లు వెచ్చించానని, రూ.3కోట్లు డిమాండ్ చేస్తున్నారని బిల్డర్ శ్రీనివాసులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూడా పనులు చేస్తుండగా వాసుదేవరెడ్డితో పాటు అవిలాల లోకనాథం రెడ్డి పనులు చేసే యంత్రాలను వస్తువులను తీసుకెళ్లిపోవడంతో బిల్డర్ శ్రీనివాసులు వారిని అడ్డుకోవడానికి ప్రయత్నించారు. ఈవిషయం రూరల్ పోలీసులకు తెలియడంతో పోలీసులు ఘటనాస్థలానికి వచ్చి పరిశీలించి వెళ్లారు. ఈ సందర్భంగా తనకు న్యాయం చేయాలని బిల్డర్ శ్రీనివాసులు వేడుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారం రావడంతో భూకబ్జా చేసేవారిపై ఉక్కుపాదం మోపాలని కోరుతున్నారు.

తిరుమలలో పెరిగిన రద్దీ

- దర్శనానికి 18 గంటలు
- భక్తులతో నిండిపోయిన 31 కంపార్టుమెంట్లు

ప్రజాశక్తి- తిరుమల: తిరుమలలోని వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లోని 31 కంపార్ట్‌మెంట్లలో భక్తులు నిండిపోయారు. బయట ఏటీసీ వరకూ క్యూ లైన్లలో భక్తులు వున్నారు. క్యూలైన్‌లో ఉన్న భక్తులకు శ్రీవారి సేవకులు ఉచిత ప్రసాదాన్ని, మంచినీరు అందిస్తున్నారు. భక్తులు ఇబ్బంది పడకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు. శుక్రవారం ఉచిత దర్శనం క్యూలైన్‌లోకి ఉదయం ఏడు గంటలకు ప్రవేశించిన భక్తులకు తిరుమల శ్రీవారి దర్శనం 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం అధికారులు తెలిపారు. గురువారం తిరుమల శ్రీవారిని 63,826 మంది భక్తులు శ్రీవారిని దర్శించుకున్నారు. వీరిలో 27,530 మంది భక్తులు తలనీలాలను సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. నిన్న తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.4.23 కోట్ల ఆదాయం వచ్చిందని టిటిడి అధికారులు తెలిపారు.

భక్తులకు అందుబాటు ధరల్లో నాణ్యమైన ఆహార పదార్థాలు

రాష్ట్ర టూరిజం మంత్రి కందుల దుర్గేష్

ప్రజాశక్తి- తిరుమల: కొండపై ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్‌కు సంబంధించి దేవరాగం హోటలను రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభించారు. శుక్రవారం ఉదయం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో దాదాపు 40కి పైగా టూరిజం డిపార్ట్మెంట్‌కు సంబంధించి హోటల్లోనూ నిర్వహిస్తున్నామని కొన్ని ప్రాంతాల్లో ప్రైవేటు వ్యక్తులకు ఈ హోటళ్లను నిర్వహణ ఉందని తిరుమల కొండపై ఉన్న హోటల్ మాత్రం ఎట్టి పరిస్థితుల్లో బయట వ్యక్తులకు అనుమతించే ప్రసక్తేలేదని తెలిపారు. నిర్వహణ మొత్తం టూరిజం విభాగ అధికారులు నిర్వహిస్తారని కొన్ని నాణ్యమైన ఆహార పదార్థాలు భక్తులను అందించాలంటే కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు సహకారం కూడా అవసరమన్నారు. అయితే టీటీడీ నిబంధనల మేరకే ఈ హోటల్లో ధరలను నిర్ణయించారని ఎట్టి పరిస్థితుల్లో అధిక ధరలకు విక్రయించమని తెలిపారు. ఆయనతోపాటు తిరుపతి ఎమ్మెల్యే శ్రీనివాసులు, జనసేన నాయకులు పాల్గొన్నారు.

టీటీడీ ఈవోను కలిసిన గౌతమ్ హరి సింఘానియా

రేమండ్స్ గ్రూప్ సీఎండీ గౌతమ్ హరి సింఘానియా తిరుమల శ్రీపద్మావతి విశ్రాంతి భవనంలో శుక్రవారం టీటీడీ ఈవో జె.శ్యామలరావును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముంబైలో శ్రీబాలాజీ మందిర్ నిర్మాణం, తిరుమల ఎస్వీ ఉన్నత పాఠశాలలో సింఘానియా ఎడ్యుకేషనల్ ట్రస్టు సహకారంతో నిర్వహిస్తున్న కార్యక్రమాలను రేమండ్స్ గ్రూప్ సీఎండీ టీటీడీ ఈవోతో చర్చించారు.

ఫ్రైడే డ్రైడే విస్తృత తనిఖీ

ప్రజాశక్తి-చిత్తూరుఅర్బన్: చిత్తూరు నగర పరిధిలోని టి.చౌటపల్లి అర్బన్ హెల్త్ సెంటర్‌ను, అపోలో కాలనీ ఏరియాలో నిర్వహిస్తున్న "ఫ్రైడే డ్రైడే కార్యక్రమంపై" శుక్రవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రభావతి దేవి విస్తృత తనిఖీ చేపట్టారు. జూలై నెల డెంగీ నివారణ మాసోత్సవం సందర్భంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలతో పాటు, ప్రతి శుక్రవారం తప్పనిసరిగా ఏఎన్‌ఎం, ఆశ, శానిటేషన్ సెక్రటరీలు వారి కేటాయించిన ఇండ్ల నందు ఇంటి లోపల బయట ప్రతి కంటైనర్లలో లార్వాలు ఉన్నది లేనిది తనిఖీ చేసి లార్వా దశ గురించి ప్రజలకు వివరించాలన్నారు. మూతలు లేని వాటిలో మంచినీరు, వాన నీరు నిల్వ ఉంటే దోమలు గుడ్లు పెట్టి లార్వా, దోమగా మారి ప్రజలకు కుట్టడంతో డెంగీ, చికెన్ గున్యా వస్తుందన్నారు. కావున ప్రతి శుక్రవారం సమిష్టిగా ప్రజలందరూ తప్పనిసరి బాధ్యతతో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం జరిగేలాగా అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా బయట బీడు ప్రాంతాల్లో ఉండే నీటిలో దోమలు పెరిగి అవి కుట్టకుండా ఉండడానికి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రాత్రులందు దోమతెరలు వాడటం, పచ్చి వేపాకు పొగ వేసుకోవటం, కిటికీలకు మెష్యులు కొట్టుకోవడం, చంటి బిడ్డలకు శరీరం పూర్తిగా కప్పి ఉంచే బట్టలు వేయటం, ఉదయం సాయంకాలం ఇంటి మెయిన్ డోర్లు ఒక గంట పాటు మూసి ఉంచటం తప్పనిసరిగా చేసినట్లయితే దోమలు పుట్టకుండా దోమల కుట్టకుండా ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండొచ్చు అని తెలిపారు. చౌటపల్లి యూపీఎస్సీ నందు వివిధ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

టీడీపీలో చేరిన వైసీపీ కార్పొరేటర్‌లు, మేయర్

టీడీపీలో చేరుతున్న మేయర్, డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి చిత్తూరు నగర పాలక సంస్థ పాలక వర్గంపై పండింది. మేయర్, డిప్యూటీ మేయర్‌తో సహా పలువురు కార్పొరేటర్లు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం నగర పాలక సంస్థ సర్వసభ్య సమావేశం రోజునే వైసీపీ నుంచి కార్పొరేటర్‌గా విజయం సాధించి మేయర్‌గా ఎన్నికైన ఎస్.అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డిలతో పాటు పలువురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగనోహన్ సంమక్షంలో చేరారు. మూడేళ్ళ క్రితం జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో నాటి అధికార పార్టీ నాయకులు 38మంది కార్పొరేటర్లను ఏకగ్రీవం చేశారు. అప్పట్లో ఏకగ్రీవాలపై పెద్ద ఎత్తున దుమారం రేగింది. ఏకపక్షంగా అధికార పార్టీ టీడీపీ అభ్యర్థులు భయపెట్టి ఏకగ్రీవం చేసిందంటూ ఆరోపనలున్నాయి. ప్రస్తుతం చిత్తూరు కార్పొరేషన్‌లో టీడీపీకి-3 స్థానాలు, స్వతంత్ర అభ్యర్థి-1 మినహా మిగిలిన 46మంది వైసీపీ కార్పొరేటర్లున్నారు. కోఆప్షన్ సభ్యులు-5 మందిలో ఒకరు గతంలోనే టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

వైసీపీ నుంచి ఒకే రోజు మేయర్, డిప్యూటీ మేయర్‌తో పాటు 18మంది కార్పొరేటర్లు టీడీపీలో చేరడంతో చిత్తూరు కార్పొరేషన్‌లో రాజకీయ గంధరగోళం నెలకొంది. రెండు, మూడు రోజుల్లో మరి కొంత మంది వైసీపీ కార్పొరేటర్లు టీడీపీలో చేరే అవకాశం ఉన్నట్లు టీడీపీ ముఖ్య నేతలు చెబుతున్నారు. టీడీపీకి సఖ్యాబలం పెరిగితే అవిశ్వాస తీర్మానం పెట్టి మేయర్‌ను మార్చే అవకాశమున్నట్లు చర్చ నడుస్తోంది. టీడీపీ కండువా కప్పుకున్న నగర మేయర్ అముద శుక్రవారం నిర్వహించిన సర్వభస్య సమావేశంలో మేయర్ స్థానంలో కూర్చోడాన్ని డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ అభ్యతరం తెలిపారు. శుక్రవారం నిర్వహించిన పలు అభివృద్ధిపనులు, కూరగాయల మార్కెట్ ఆధునీకరణ, ఇతర అజెండాలకు మేయర్ అముద అధ్యక్షతన కార్పొరేటర్లు ఆమోదం తెలపడాన్ని ఆక్షేపించారు. ఎక్స్ అఫిషియో సభ్యులుగా ప్రమాణం చేసి సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న చిత్తూరు, పూతలపట్టు ఎమ్మెల్యేలు గురజాల జగనోహన్, డాక్టర్ మురళీ కృష్ణ పార్టీలకు అతీతంగా చిత్తూరు నగర అభివృద్ధికి కలసి పని చేద్దాం అంటూ కార్పొరేటర్లకు సూచించారు. వైసీపీ నుంచి తెలుగుదేశం పార్టీలో చేరిన కార్పొరేటర్లు, మేయర్, డిప్యూటీ మేయర్ విషయంపై వైఎస్‌ఆర్‌సిపి ఎలా స్పందిస్తోందో వెచిచూడాలి.

టిడిపిలో చేరిన వారికి సభ్యత్వం రద్దు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: వైసీపీ నుంచి టీడీపీలో చేరిన చిత్తూరు నగర మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి కార్పొరేటర్లు 18మందితో పాటు కోఆప్షన్ సభ్యులు నళిని, కోలా కిరణ్‌లను వైసీపీ సాధారణ సభత్వం తొలగిస్తున్నట్లు వైసీపీ చిత్తూరు జిల్లా అధ్యక్షులు భరత్ శుక్రవారం ఒక ప్రటనలో విడుదల చేశారు.

పార్టీలో కష్టపడిన వారికి గర్తింపు: మాజీ ఎమ్మెల్సీ

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని టీడీపీ రాష్ట్ర నాయకులు మాజీ ఎంఎల్‌సి దొరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీపీ రాష్ట్రంలో ఘన విజయం సాధించడంతో వైసీపీ నుంచి అనేక మంది టీడీపీలో చేరుతున్నారని అయితే పార్టీ కోసం 2019 నుంచి ఇప్పటి వరకు కష్టపడి పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. చిత్తూరు కార్పొరేషన్ అభివృద్ధి కోసం పార్టీలో కొనసాగుతామని వెల్లడించిన మేయర్ డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు చెప్పారని, అదేవిధంగా గతంలో టీడీపీ కోసం కృషి చేసిన నాయకులు, గత ఎన్నికలలో కార్పొరేటర్ పోటీ చేసిన నాయకులను గుర్తించి నామినేటెడ్ పదవులు ఇవ్వనున్నట్లు చెప్పారు. దీనిపై నాయకులు, కార్యకర్తలు ఎలాంటి అపోహాలు అవసరం లేదన్నారు.

మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం

- ఎస్ఈబి డైరెక్టర్ సుబ్బరాజు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: గంజాయి ఇతర ఎన్‌డిపిఎస్ నాటుసారా, అక్రమ మద్యం, అక్రమ ఇసుక తదితర అంశాలపై ఎస్పీ మణికంఠ చందోలు ఆదేశాలతో శుక్రవారం జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డైరెక్టర్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్ఈవో మాట్లాడుతూ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానంతో దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులకు శిక్ష పడేలా కృషి చేయాలన్నారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి గంజాయి, నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణాను అరికట్టాలన్నారు. సెబ్ పోలీస్‌స్టేషన్ల పరిధిలో నమోదైన గంజాయి, ఎన్‌డిపిఎస్, ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే అక్రమ మద్యం, ఇసుక ఇతర కేసులు, నాటు సారా నిర్మూలనకు చేపట్టిన చర్యలు, బౌండ్ ఓవర్ కేసులు నమోదు, ఇతర విషయాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పెండింగ్ కేసుల ఇన్వెస్టిగేషన్లో ప్రొసిజర్ ప్రకారం అన్ని జాగ్రత్తలు పాటిస్తూ సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి దర్యాప్తు వేగంగా పూర్తి చేసి నిందితులను అరెస్ట్ చేయాలని, కోర్టులో ఛార్జ్ షీట్లు దాఖలు చేసి ముద్దాయిలకు శిక్ష పడేలా చెయ్యాలన్నారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీధర్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లాలోని ఎస్ఈబి ఇన్స్పెక్టర్లు, ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్ఈబి డైరెక్టర్ సుబ్బ రాజు

మధ్యాహ్న భోజనం తనిఖీ

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: నగరి మండలంలోని ఎం. కొత్తూరు జెడ్పీ ఉన్నత పాఠశాలను ఎంఈవో బి.నమశ్శివాయం శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా పాఠశాల విద్యార్థుల హాజరు సంఖ్య ఎంతమంది విద్యార్థులు మధ్యాహ్నం భోజనము తింటున్నారు అనే అంశాన్ని పరిశీలించారు. బియ్యము, గుడ్లు, చిక్కి పెడుతున్నారా, లేదా? అని ఆరాతీశారు. టేస్ట్ రిజిస్టర్, స్టాక్ రిజిష్టర్‌లను, మధ్యాహ్న వంటగదిని పరిశీలించారు. మధ్యాహ్న రిజిస్టర్స్ అప్‌డేట్‌లో లేదని ప్రతి రోజు రోజువారి లెక్కలను నమోదు చేయాలన్నారు. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినేవారి సంఖ్యను పెంచాలని ప్రధానోపాధ్యాయులు గీతా కుమారికి సూచించారు.

నేటి నుంచి కుంభాభిషేక పూజలు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: నగరి మున్సిపల్ పరిధి పుదుపేట నాగాలమ్మ ఆలయంలో శనివారం నుంచి కుంభాభిషేక పూజలు ప్రారంభం కానున్నాయి. రెండు రోజుల పాటు కుంభాభిషేక పూజలను వేడుకగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. శుక్రవారం ఆలయం వద్ద ఏర్పాట్లు ఊపందుకున్నాయి. ఆలయంలో నూతనంగా ప్రతిష్ఠించే దేవతా మూర్తుల విగ్రహాలను ఆలయం వద్ద ఉంచి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. శనివారం హోమపూజలు, వాస్తు పూజలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ఠ చేస్తామని, ఆదివారం మహా కుంభాభిషేకం, మహా అభిషేకం, ఉత్సవ మూర్తుల ఊరేగింపు ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

ప్రజాశక్తి-గంగవరం: మండలంలోని మేలుమాయి జెడ్పీ ఉన్నత పాఠశాలకు టిడిపి నాయకులు శ్రీనివాసులు కుర్చీలు, స్కూల్ల వితరణ చేశారు. ఆదివారం రమేష్ రెడ్డి సీఎం, డిప్యూటీ సీఎం ల ఫోటోలను అందజేశారు. పాఠశాల హెచ్ఎం శ్రీధర్ బాబు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు ఇలాంటి దాతల సహకారం ఎంతైనా అవసరమన్నారు. అదే విధంగా దాతలు అందించిన వస్తువులను సక్రమంగా ఉపయోగించుకుని విద్యార్థులు బాగా చదువుకోవాలని కోరారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంగాధర్, సెల్వ రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భవిష్య నిధి లెక్కలు తేల్చండి: ఎస్టీయు

ప్రజాశక్తి-చిత్తూరు అర్బన్: ఉద్యోగ, ఉపాధ్యాయుల నెల నెల జీతాల నుంచి పొదుపు చేస్తున్న భవిష్య నిధి మొత్తాల వివరాలను పారదర్శకంగా బహిర్గతం చేయాలని ఎస్టీయు చిత్తూరు జిల్లా శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మదన్మోహన్ రెడ్డి, బి.మోహన్ డిమాండ్ చేశారు. శుక్రవారం రాష్ట్ర నాయకులు గంటా మోహన్, హేమచంద్ర రెడ్డి, పురుషోత్తంనాయుడు, లోకనాథ్ రెడ్డి తదితరులతో కలిసి జిల్లా పరిషత్ సీఈవో గ్లోరియా గారికి ఒక లేఖను సమర్పించారు. అనంతరం వివిధ అంశాలను గురించి చర్చించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కోట్లాది రూపాయల పి.ఎఫ్ మొత్తాల వివరాలు రహస్యంగా దాచి పెట్టాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు.

రేపు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: మండలంలోని గుంతూరు పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు టీడీపీ వాణిజ్య విభాగ అధ్యక్షులు వంశీ చౌదరి తెలిపారు. శుక్రవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం బెంగళూరుకు చెందిన వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం గుంతూరులో నిరసిస్తున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం2.30 గంటలకు వరకు వైద్య పరీక్షలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. సమస్యలు ఉన్న క్యాన్సర్, గుండె, కిడ్నీ, ఎముకలు, బి.పి. షుగర్, కీళ్ళు, గ్యాస్టిక్, వ్యాధులతో బాధపడుతున్న వారికి అనుభవం ఉన్న వైద్యనిపుణులతో పరీక్షలు చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. ఈ శిబిరంలో చికిత్స చేసుకొని అవసరమైన వారికి ఎన్‌టీఆర్ ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా శస్త్రచికిత్స చేపడతామని వెల్లడించారు.

9న తలనీలాల వేలం

ప్రజాశక్తి-వెదురుకుప్పం, కార్వేటినగరం: కార్వేటినగరం కుమారగిరిపై వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యస్వామి దేవస్థానంకు సంబంధించి 28 నుంచి 31వరకు పోగైన తలనీలకు సంబంధించి ఈ నెల 9వ తేది మధ్యాహ్నం 2.30గంటలకు దేవదయ శాఖ అధికారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించబడునని కార్యనిర్వహక అధికారి ఎం.కృష్ణనాయక్ తెలిపారు. ఇందులో పాల్గొనేవారు రూ.20వేలు డిపాజిట్ చెల్లించి బహిరంగ వేలంలో పాల్గొనాలని కోరారు. జులై 28 నుంచి 31 తేది వరకు ఆడి కృతిక ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

కోరిన వారందరికీ 'ఉపాధి'

ప్రజాశక్తి-బైరెడ్డిపల్లి: కోరిన ప్రతి ఒక్కరికీ ఉపాధి పనులు కల్పిస్తామని ఏపీవో హరి అన్నారు. శుక్రవారం మండలంలోని పలు ప్రాంతాల్లో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రోజుకు 635మంది కూలీలు మాత్రమే ఉపాధి హామీ పనులకు వస్తున్నారని కూలీల సంఖ్య చాలా వరకూ పెరగాల్సి ఉందన్నారు. మండలంలో 21 పంచాయతీలుండగా అందులో 17మంది మాత్రమే ఫిల్డ్ అసిస్టెంట్‌లు పనిచేస్తున్నారని 4 పంచాయతీల్లో ఖాళీలుండా యని పేర్కొన్నారు. వీలైనంత ఎక్కువ మందికి పనులు కల్పించేందుకు సిద్ధంగా ఉన్నామని, రైతులు, గ్రామీణులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉద్యానపంటల పెంపకానికి అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.

రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదు: ఎమ్మెల్యే థామస్

ప్రజాశక్తి-వెదురుకుప్పం, కార్వేటినగరం: రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వైద్యులకు సూచించారు. శుక్రవారం ఆయన కార్వేటినగరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వైద్య అధికారులతో మాట్లాడుతూ నాణ్యమైన వైద్యాన్ని అందించేలా వైద్య అధికారులు నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. అదేవిధంగా 50పడకల ఆసుపత్రి భావన నిర్మాణ పనులను పరిశీలించి, ఆసుపత్రి బిల్డింగ్ నిర్మాణానికి సంబంధించిన అధికారులతో డాక్టర్ థామస్ మాట్లాడి 2025ఫిబ్రవరి లోపు పూర్తి చేసే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. అదే విధంగా అధునాతనమైన సాంకేతిక పరికరాలను అందుబాటులో అత్యవసర పరిస్థితులోను వేరే ప్రాంతాలకు వెళ్ళా అవసరం లేకుండా అవసరమైన అన్ని వస్తువులతో కూడిన చికిత్సలు అందే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వైద్య అధికారుల సమీపాలన కచ్చితంగా పాటించాలని ఇక్కడ ఎలాంటి ఇబ్బందులు ఉన్న తమ దృష్టికి తీసుకెళ్తే వెంటనే తగు చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరిస్తానని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్ రోగులు, ఉన్న గది, మెడిసిన్ నిల్వ ఉంచిన గదిని పరిశీలించారు. మండపం నుంచి ఆసుపత్రి వరకు వీధిలైట్లు ఏర్పాటు చేయాలని ఈవో మణిని ఆదేశించారు. ఎమ్మెల్యే నాయకులు చెంగ్రాయల్ యాదవ్, రాజేంద్ర రెడ్డి, వాసుదేవరెడ్డి, రవి యాదవ్, రమేష్, మురళీకృష్ణ, సోమశేఖర్ యాదవ్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ థామస్

వీధి దీపాల ఏర్పాటు

కార్వేటినగరంలోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సకారం ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ తనిఖీ చేశారు. దీంతో వైద్య సిబ్బంది, రోగులు రాత్రుల సమయంలో వీధిలైట్లు లేకపోవడంతో పాములు బేడాద ఉందని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. దీంతో ఈవో మణికి వెంటనే ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తక్షణమే స్పందించిన ఈవో వీధిలైట్లు ఏర్పాటు చేశారు. దీంతో రోగులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆలయాల పరిశీలన

ప్రజాశక్తి-శాంతిపురం: శాంతిపురం మండలం కర్లగట్టలోని ప్రాముఖ ధర్మరాజుల స్వామి దేవాలయం, రాళ్ళబూదుగూరులోని అతి పురాతన శ్రీ కోదండరామ స్వాముల వారి దేవాలయాలను అభివృద్ధి చేయడానికి దేవాదాయ శాఖ అధికారులు ఆలయాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడానికి పరిశీలించారు. సీఎం చంద్రబాబు పర్యటనలో భాగంగా నియోజకవర్గంలోని ముఖ్యమైన దేవాలయాలను అభివృద్ధి చేస్తానని మాట ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం పలు దేవాలయాలను అభివృద్ధి పరచడానికి చంద్రబాబు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందులో భాగంగా కర్లగట్టలోని ధర్మరాజుల స్వామి దేవాలయం, రాళ్ళబూదుగూరులోని కోదండరామాలయాన్ని అధికారులు పరిశీలించారు. త్వరలోనే దేవాలయ అభివృద్ధి పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ సహాయక కమీషనర్ నెహ్రూ అమరావతి, డిఇ చక్రధర్, ఏఇ ఆనంద్, సహాయక ఏఇ దుర్గా ప్రసాద్, చంద్ర శేఖర్, నాగరాజు, చంద్రశేఖర్, ముని, రుద్రప్ప, గోపాల్, గిరిధర్, బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పం: మండల కేంద్రంలోని శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యస్వామి ఆలయ పునర్నిర్మాణం కోసం చర్యలు చేపడుతున్నట్లు దేవాదాయ శాఖ డిప్యూటీ స్వతి నెహ్రూ పేర్కొన్నారు. శుక్రవారం ఆలయ పరిసరాలను సందర్శించి పునర్నిర్మాణాలకు చేపట్టనున్న పనులను ఆలయ ధర్మకర్త సీతాపతి, టిడిపి నేతలతో సమీక్షించారు. దేవాదాయ శాఖ ద్వారా అవసరమైన నిధులను మంజూరు చేసేందుకు టిడిపి నేతలు కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆనంద రెడ్డి, ఆంజనేయ రెడ్డి, మునస్వామి, రామూర్తి, నారాయణవారి ,మనోహర్, చిన్న కృష్ణ, రామకృష్ణప్ప తదితరులు పాల్గొన్నారు.

రెస్కో ఉద్యోగులకు అర్హత పరీక్షలు



ప్రజాశక్తి-శాంతిపురం: గత పాలకవర్గంలో నియమించిన రెస్కో ఉద్యోగస్తులు కొందరికి శాంతిపురం సబ్‌స్టేషన్ ఆవరణలో రెస్కో ఉన్నతాధికారులు శుక్రవారం అర్హత పరీక్షలు నిర్వహించారు. గత వైసిపి ప్రభుత్వంలో రెస్కో పాలకమండలి సుమారు 109మంది ఉద్యోగస్తులను అడ్డగోలుగా నియమాలకు విరుద్ధంగా చేపట్టారని ప్రస్తుత ప్రభుత్వం విచారణ చేపట్టింది. దీనిపై జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్ విచారణ చేపట్టి వారందరికీ అర్హత పరీక్ష నిర్వహించి నిజా నిజాలు తేల్చాలని జెసి శ్రీనివాసులను ఆదేశించారు. విచారణ చేపట్టిన జెసి శ్రీనివాసులు రెస్కోలో జరిగిన అవినీతిపై విచారణ చేపట్టారు. అలాగే గత పాలకమండలి నియమించిన ఉద్యోగులందరికీ ప్రయోగాత్మకమైన పరీక్షలతో పాటు పాత పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలు రెస్కో ఎండి ప్రభాకర్, సీనియర్ అధికారి మదన్ ఆధర రెస్కో అధికారులచే రెస్కో కార్యాలయం ఆవరణలో విద్యుత్ స్తంభాలు ఎక్కడం ఇతరత్ర పరిచర్యలు నిర్వహించారు. అందులో సుమారు 60మంది అన్ క్వాలిఫై అయ్యారని రెస్కో అధికారుల చర్చ జరిగింది. అయితే ఈ పరీక్షపై మొత్తం నివేదికను కలెక్టర్, జెసిలకు అందిస్తామని ఆ తర్వాత నిర్ణయాలు వారే తీసుకుంటారని వారు తెలిపారు. అయితే లక్షల రూపాయలు డబ్బులు ముడుపులుగా అప్పచెప్పిన బాధితులు పరీక్షల్లో అర్హత సాధించకపోవడంతో వారందరూ అయోమయ పరిస్థితిలో పడ్డారు అలాంటి వారికి గత పాలకమండలి ప్రస్తుత ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

శ్మశాన వాటికకు దారి కరువు!

- పంట పొలాలే దిక్కు
- ఏళ్లు గడుస్తున్నా స్పందించని వైనం
- మనిషి చివరి మజిలీకి ఇక్కట్లు

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: స్వాతంత్రం వచ్చి ఇన్నేళ్లయినా, దేశం, రాష్ట్రాలు అభివృద్ధి బాటలో పరుగులు పెడుతున్నాయని రాజకీయ నాయకులు పదేపదే చెబుతుంటారు. కానీ ఎన్నికల ముందు ప్రచారాలకు వెళ్లినప్పుడు రాజకీయ పార్టీలు 'మేము అది చేస్తాం.. ఇది చేస్తాం..' అని మోసపూరిత హామీలు చెబుతున్నా ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించిన తర్వాత అవి పూర్తిగా మరిచిపోతున్నారు. ఈ పరిస్థితి ఎప్పటి నుంచో జరుగుతోంది. ఇలాంటి హామీలలో కనీసం మనిషి చివరి మజిలీ అయినా ఎలాంటి ఇక్కట్లు లేకుండా సమస్య ఉన్న గ్రామాలలో ప్రభుత్వాలు జోక్యం చేసుకొని శ్మశాన దారి సమస్యను పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై వుంది. ఇదే పరిస్థితి ప్రస్తుతం ఏర్పేడు మండలం మండలం మర్రిమంద దళితవాడలో నెలకొంది. మర్రిమందకు చెందిన వ్యక్తి ఇటీవల మరణించడంతో శ్మశానానికి వెళ్లే దారి లేక పంట పొలాల నుంచి వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో ఆ గ్రామస్తులు అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులకు, రాజకీయ నాయకులకు పలుమార్లు విన్నవించుకున్నా ఎలాంటి స్పందన లేదని ఆ గ్రామస్తులు వాపోతున్నారు. ఈ శ్మశాన దారి సమస్యకు ప్రభుత్వం స్పందించి వెంటనే పరిష్కరించాలని మర్రిమంద దళితవాడ వాసులు కోరుతున్నారు.

శ్మశానికి దారి సౌకర్యం లేక మృతదేహాన్ని పొలాలపై తీసుకెళుతున్న దృశ్యం (ఫైల్ ఫొటో)

రహదారి భద్రతా నియమాలు పాటించండి : ఎంవిఐ

ప్రజాశక్తి- శ్రీకాళహస్తి: వాహన చోదకులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి దామోదర్ నాయుడు సూచించారు. శ్రీకాళహస్తి మోటారు వాహన తనిఖీ అధికారి కార్యాలయంలో శుక్రవారం పాఠశాల, కళాశాలల బస్సులకు సంబంధించిన వాహన చోదకులకు రహదారి భద్రతపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంవీఐ దామోదర్ నాయుడు మాట్లాడుతూ కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కావడంతో డ్రైవర్లు అందరూ బస్సు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అతివేగం తగదని, సెల్ ఫోన్లు ఉపయోగించకూడదని తెలిపారు. ప్రతి వాహనంతో పాటు తప్పనిసరిగా ఒక అటెండర్ ఉండాలన్నారు. విద్యార్థులు వాహనాన్ని ఎక్కేటపుడు, దిగేటపుడు వారికి సహాయపడాలని తెలిపారు. డ్రైవర్లకు వాహనాన్ని నడపడంలో కనీసం ఐదు సంత్సరాల అనుభవం ఉండాలని వయస్సు 60 ఏళ్లకు మించరాదన్నారు. ప్రతిరోజూ వాహన కండిషన్ చూసుకొని ఎప్పటికప్పుడు సరిచేసు కోవాలన్నారు. పాఠశాల యాజమాన్యాలు విద్యార్థుల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితిని గమనిస్తూ వారికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. పరిమితికి మించి విద్యార్థులను బస్సులలో రవాణా చేయరాదన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించి వారికి పాఠశాల బస్సుల విషయంలో ఏమైనా ఫిర్యాదులు ఉంటే పరిష్కరించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులందరూ తమ పిల్లల్ని బస్సు ఎక్కించేటపుడు, బస్సు నుంచి తిరిగి వచ్చినప్పుడు జాగ్రత్తగా తీసుకువెళ్లాలని దామోదర్ నాయుడు సూచించారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు అందరూ జాగ్రత్తలు తీసుకున్నప్పుడే విద్యార్థులు క్షేమంగా పాఠశాలలకు వెళ్లి రావడానికి వీలు కలుగుతుందన్నారు. పాఠశాలల యాజమాన్యాలు, డ్రైవర్లు నిబంధనలు పాటించి విద్యార్థులను క్షేమంగా వారి వారి గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. ఇందులో ఎలాంటి పొరబాట్లకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎంవీఐ దామోదర్ నాయుడు హెచ్చరించారు.

ట్రాఫిక్‌కు ఏది పరిష్కార మార్గం

- రైల్వేగేట్ పడితే కిక్కిరిసే ట్రాఫిక్
- నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న అధికారులు

ప్రజాశక్తి-చిత్తూరు డెస్క్: నగరి నుంచి చిత్తూరుకు వెళ్లే మార్గంలో ఏకాంబరకుప్పం వద్ద ఉన్న రైల్వే క్రాసింగ్ ప్రయాణీకులను ఇబ్బందులకు గురిచేస్తోంది. ఈ స్టేషన్ వద్ద అప్పర్ ట్రాక్, లోయర్ ట్రాక్ అంటూ రెండు ట్రాక్స్ ఉన్నాయి. అప్పర్ ట్రాక్‌పై ట్రైన్లు వెళ్లినా ట్రాఫిక్ సమస్య ఉండదు. అయితే లోయర్ ట్రాక్‌లో వెళ్లే ట్రైన్ల కారణంగా గేట్లు పడటంతో ట్రాఫిక్ సమస్య వస్తోంది. పలు ట్రైన్లు ఈ ట్రాక్‌లో వెలుతుండటంతో పలుమార్లు గేటువేయాల్సి వస్తోంది. ఈ మార్గంలోనే చిత్తూరుతో పాటు, పళ్ళిపట్టు, సత్రవాడ, కేవీపీఆర్‌పేట, తెరణి, మిట్టపాళెం తదితర గ్రామాలకు వెళ్లాల్సి ఉండటం ఉదయం, సాయంత్రం విద్యార్థులు, ఉద్యోగులు అధికంగా ఈ మార్గంలో ప్రయాణిస్తుండటంతో రైల్వేగేట్ వద్ద మితిమీరిన ట్రాఫిక్ ఏర్పడుతోంది. ప్రత్నామ్నాయంగా వాడుకోవడానికి మరో మార్గం లేకపోవడంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అండర్ బ్రిడ్జి ఉన్నా పూర్తిగా మట్టిపేరుకుపోవడం, వర్షపు నీటితో బురదగా ఉండటంతో అటువైపు వెళ్లేందుకు ప్రయాణీకులు సాహసించలేకపోతున్నారు. ఈ సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా రెండు ట్రాకులలో ఒక ట్రాక్‌లోనే కదా ట్రాఫిక్ సమస్య అదేం అంత పెద్దది కాదులే అంటూ కొట్టిపారేస్తున్నారు. ఓవర్ బ్రిడ్జి ఏర్పాటుకు పరిశీలన చేసి వెళ్లిన రైల్వే అధికారులు సైతం ఆ అంశాన్ని కాగితాలకే పరిమితం చేశారు. రైల్వే గేటుతో తంటా తీరేదెప్పుడంటా అంటూ ప్రయాణీకులు మదనపడుతున్నారు. రైల్వే అధికారులు సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతున్నారు.

అంతర్రాష్ట్ర దొంగల అరెస్ట్

- రూ.5 లక్షల విలువైన ద్విచక్ర వాహనాలు స్వాధీనం

ప్రజాశక్తి-వీకోట: మండల పరిధిలో ద్విచక్ర వాహనాలు చోరీ చేస్తున్న ఇద్దరు అంతర్రాష్ట్ర దొంగలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి రూ. ఐదు లక్షల విలువచేసే 9ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నట్లు పలమనేరు డీఎస్పీ విష్ణు రఘువీర్ తెలిపారు. శుక్రవారం ఆయన వివరాలను వెల్లడించారు. పట్టణ సమీపంలోని పాపేపల్లి జాతీయ రహదారిపై సిఐ లింగప్ప, ఎస్ఐ బాబు వారి బృందం వాహనాలు తనిఖీ చేస్తుండగా పల్సర్ బైక్‌లో ఇద్దరు రావడంతో పోలీసులను వారిని గమనించి అదుపుచేసే క్రమంలో ఆపకుండా వెళ్లడంతో అనుమానం వచ్చిన పోలీసులు వెంబడించి వాళ్లని పట్టుకొని విచారించారన్నారు. ద్విచక్ర వాహనాలు దొంగతనాలకు పాల్పడుతున్నారని వాళ్ళు చెప్పడంతో వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. పోలీసులు విచారించగా తమిళనాడు రాష్ట్రం పెర్నంభట్ సమీపంలో తొమ్మిది ద్విచక్ర వాహనాలను దాచి పెట్టినట్లు వారి వద్ద నుంచి సమాచారం రాబట్టారు. అక్కడికి వెళ్లి ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయిలను శుక్రవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన తెలిపారు. చోరీకి గురైన వాహనాలను స్వాధీనం చేసుకునేందుకు కృషి చేసిన పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. వీరికి చిత్తూరు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా రివార్డ్ అందజేస్తామని డిఎస్పి తెలిపారు.

పారిశుద్ధ్య పనులు త్వరగా పూర్తి చేయండి: డిపిఓ

ప్రజాశక్తి-బంగారుపాళ్యం: పారిశుద్ధ్య పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మి అన్నారు. శుక్రవారం బంగారుపాళ్యం మండల కేంద్రంలో పారిశుద్ధ్య పనులను తనిఖీ చేపట్టారు. ఆమె మాట్లాడుతూ మురికి కాలవల్లో చెత్తను తొలగించి మురికి నీరు ప్రవహించే విధంగా చూడాలన్నారు. మురికి నీరు నిల్వ ఉండడంతో దోమలు వృద్ధి చెంది దుర్వాసన వస్తుందన్నారు. ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని వాటి నివారించేందుకు మురికి కాలువల శుభ్రం చేయాలని ఇండ్ల సముదాయాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, అవంతి సచివాలయ ఇంజనీర్ అసిస్టెంట్లు పారిశుద్ధ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే ఊరుకోం'

ప్రజాశక్తి-పలమనేరు: ఉపాధి కూలీలకు అన్యాయం చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని బహుజన రైతు ఉపాధి కూలీల మహాసభ బృందం ఉద్ఘటించారు. అందులో భాగంగా శుక్రవారం పలమనేరు పట్టణంలోని జాతీయ మానవ హక్కుల కార్యాలయంలో శివాడి గోవిందు అధ్యక్షతన నియోజకవర్గ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు డివి మునిరత్నం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. శివాడి గోవిందు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలు నుంచి గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు ఉపాధి పనులు లేక చాలా ఇబ్బందులు గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాష్ట్ర వ్యాప్తంగా కూలీలకు పని లేక వలసలు నివారణ కోసం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే ప్రారంభంలో మాత్రం పాలకులు, అధికారులు ఆగమేగాలతో కూలీలకు పని కల్పించినా కాలక్రమేన ఆ పథకం ఉన్నత వర్గాల చేతిలోకి వెళ్లి కూలీలకు మోసం చేశారని దుయ్యబట్టారు. భవిష్యత్తులో బహుజన రైతు ఉపాధి కూలీల మహాసభ ద్వారా అధికారులపై ఒత్తిడి తెచ్చి నిజమైన కూలీలకు న్యాయం జరిగే విధంగా పోరాడుతామని దళారీ వ్యవస్థను రూపుమాపడానికి ఐక్య ఉద్యమం చేపడతామన్నారు. బినామీ పేర్లతో దళారులు కూలీలకు చెందాల్సిన కోట్లాది రూపాయలను సొమ్ము చేసుకుని దాచుకోవడానికి ఉపాధి అధికారులే కారణమని మండిపడ్డారు. అనంతరం తాత్కాలిక కమిటీని ఎన్నిక చేశారు. కన్వీనర్‌గా శివాడీ గోవిందు, కో కన్వీనర్లుగా ఆదిశేఖర్, బాలయ్య, ఆర్గనైజర్లుగా, కోటేశ్వర్, మురళి, రమేష్, ప్రకాష్, గంగాధర్‌లని ఎన్నుకున్నారు.

వ్యర్థాల తొలగింపు

ప్రజాశక్తి-గంగాధర నెల్లూరు: నీవా నదిలో భారీ ఎత్తున చికెన్ వ్యర్థాలను పారబోయడంతో ఆ ప్రాంతం మొత్తం దుర్గంధ భరితంగా మారింది. గురువారం అధికారులు జెసిబిని ఏర్పాటు చేసి చికెన్ వ్యర్థాలు తొలగించారు. పంచాయతీ కార్యదర్శి అంజాద్ బాషా దగ్గర ఉండి నీవా నది పరివాహక ప్రాంతాన్ని జెసిబి సహాయంతో చికెన్ వ్యర్థాలను, ఫ్యాక్టరీ వ్యర్థాలను తొలగించారు. దహన సంస్కారాలు చేసుకోవడానికి కూడా త్వరలోనే పరిష్కారం చేపడుతామని తెలిపారు. అనంతరం జీడీ నెల్లూరు మండల కేంద్రంలోని చికెన్ దుకాణాల యజమానులకు నోటీసులు అందజేసి చికెన్ వ్యర్థాలను నీవా నదిలో పడవేయకూడదని, ఒకవేళ నిబంధనలను అతిక్రమిస్తే భారీ జరిమానాలతో దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు

ప్రజాశక్తి-రామకుప్పం: ప్రకృతి వ్యవసాయంలో అధిక దిగుబడులు సాధించవచ్చు అని వ్యవసాయ విశ్వవిద్యాలయం డైరెక్టర్ ప్రమీల రాణి, ప్రాంతీయ పరిశోధకులు సుమతి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని విజలాపురం గ్రామంలో వేరుశనగ పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వేరుశనగ విత్తన శుద్ధి, కలుపు నివారణతో అధిక దిగుబడి సాధించవచ్చున్నారు. పంటకు పిచికారి చేయవలసిన మందులను రైతులకు క్షుణ్ణంగా వివరించారు. ప్రభుత్వం ద్వారా అందుతున్న ఎరువుల రాయితీలు, ప్రోత్సాహకాలను వివరించారు. విజలాపురంలోని కృషి విజ్ఞాన కేంద్రం స్థాపనతో రైతులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో రాము, రాజేష్, వ్యవసాయ అధికారి అమృత, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అఖిల భారత బీమా ఉద్యోగుల సం ఘం 74వ ఆవిర్భావ వారోత్సవాల్లో భాగంగా పట్టణం లోని స్థానిక ఎల్ఐసి కార్యాలయ ఆవరణలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. తిరుపతి స్విమ్స్ బ్లడ్ బ్యాంక్ ఇన్‌ఛార్జి శ్రీధర్ బాబు సహకారంతో రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. కేఎంఆర్ పుత్తూరు కాలేజి ఫిజియోథెరపీ విద్యార్థులు, తిరుపతి జిల్లా ఆటో యూనియన్ జిల్లా కార్యదర్శి ఎస్ పురుషోత్తం, సిద్ధార్థ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు, స్థానిక ఉద్యోగులు, ఎల్ఐసి ఏజెంట్లు, దాదాపు 61 మంది రక్తదానం చేశారు. రక్తదానం చేసిన వారికి స్విమ్స్ వారు సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ హేమాద్రి, వెంకటముని, అరవింద్, ఎత్తు రాజులు, యూనియన్ అధ్యక్షులు దస్తగిరి, కార్యదర్శి లక్ష్మణ్ కుమార్, సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ వెంకటేష్, యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు దాసరి మునెయ్య, ఎస్ఎస్ నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎల్ఐసి సిబ్బంది పాల్గొన్నారు.

తప్పిన పెను ప్రమాదం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు పట్టణంలో శుక్రవారం సాయంత్రం గుడియాత్తం రోడ్డు సర్కిల్ నుంచి బెంగళూరు వైపు వెళ్లే రహదారిలో మిల్క్ లారీ ప్రమాదవశాత్తు డివైడర్ బోర్డులను ఢీకొని ఆగింది. ఈ ప్రమాదంలో అటుగా ప్రయాణిస్తున్న వాహనదారులకు పెను ప్రమాదం తప్పింది.

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE :: PUTTUR
O.S. No. 142 / 2023
BETWEEN:-
T. Haritha ..... Plaintiff
And:-
G. Panchrathnamma and others ....Defendants
SUMMONS TO THE DEFENDANT NO. 4
To
D4. G. Balakrishna, S/o G. Doraswamy,
Residing at, 48 Basivireddy Palli Village,
49 Kothapalli Post, S.R. Puram Mandal,
Chittoor District.
Please take summons that the plaintiff have filed above suit against you before the Hon'ble Addl junior Civil Judge court puttur and the same posted to 16.07.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 16-07-2024 at about 10.30 A.M, and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.
By order
Sri. Gali Suresh Babu, B.A. B.L., Advocate for the Plaintiff, Puttur.

IN THE COURT OF THE ADDL JUNIOR CIVIL JUDGE :: PUTTUR
I.A. No. 235 / 2023
O.S. No. 142 / 2023
Between:
T. Haritha ..... Petitioner/Plaintiff
And:-
G. Panchrathnamma and others ....Respondents/Defendants
NOTICE TO THE RESPONDENT NO. 4
To
R4. G. Balakrishna, S/o G. Doraswamy,
Residing at, 48 Basivireddy Palli Village,
49 Kothapalli Post, S.R. Puram Mandal,
Chittoor District.
Please take notice that the Petitioner/plaintiff have filed above suit against you before the Hon'ble Addl junior Civil Judge court puttur and the same posted to 16.07.2024 for your appearance. Hence your directed to appear before the afore said court on 16-07-2024 at about 10.30 A.M, and file your objections if any through advocate (or) in person otherwise the matter will be decided exparte.
By order
Sri. Gali Suresh Babu, B.A. B.L., Advocate for the Plaintiff, Puttur.

IN THE COURT OF THE DISTRICT JUDGE OF CHITTOOR
A.S.No. 41 OF 2021
BETWEEN:
Smt.Shaniyaz and another .... Appellants
AND:
Smt.Thaibunnisa (died) and others ... Respondents
NOTICE TO 3rd RESPONDENT
To
R3.
Shabana Begum
D/o Late Syed Ul Haq
No.28-3-1, F Cross,
Ramnagar Colony,
Chittoor.
Please take notice that the above matter is posted to 23-7-2024 for your appearance before the above said Hon'ble Court. Therefore please be present on **23-7-2024 at 10-30 AM** before the said Hon'ble Court, either in person or through an Advocate and file your objections if any. Failing which the matter will be decided Ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd. K.BALA KUMAR
Advocate for Appellant